
# మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికి కృషి

- జీడిమెట్ల ఫాక్ సాగర్‌లో చేప పిల్లల విడుదల
- మత్స్య కారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

జీడిమెట్ల, అక్టోబర్ 8 : సుభాష్‌నగర్ డివిజన్ పరిధి జీడిమెట్ల ఫాక్ సాగర్‌లో ఆదివారం 2.95 లక్షల చేప పిల్లలను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ విడుదల చేశారు. అనంతరం మత్స్యకారులకు గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య వృత్తి కుదేలై దానిపై ఆధారపడిన మత్స్యకారుల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2016లో ఉచిత చేప పిల్లల పంపిణీని ప్రారంభించారన్నారు. ఈ పథకం మత్స్యకారులకు వరంగా మారి వారి జీవితాలు ఆర్థికంగా బలోపేతమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డీఎఫ్ఓబీ పూర్ణిమా, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, ముదిరాజు సంక్షేమ సంఘం నాయకులు స్వామి, చిలుకూరి కృష్ణ, యాదమ్మ, వీరేశ్, శంకర్, లక్ష్మణ్, శ్రావణ్‌కుమార్, వెంకటేశ్, సత్తెమ్మ, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు



ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, అక్టోబర్ 8 : ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వివిధ ప్రాంతాలకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు ఆదివారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా.. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు తదితరులు ఉన్నారు.

## మేయర్ దంపతులను కలిసిన నేతలు



మేయర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు ఆగంరాజు, చిట్ల దివాకర్ తదితరులు

దుండిగల్, అక్టోబర్ 8 : తమ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు కార్పొరేటర్లు, కాలనీ సంక్షేమ సంఘాల నేతలు ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి దంపతులను కలిసి విజ్ఞప్తి చేశారు. 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, 17 డివిజన్ కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజు ఆయా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి మేయర్ దంపతులను కలిశారు. అదేవిధంగా ఇటీవల 14వ డివిజన్‌లో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన నేపథ్యంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతోపాటు డివిజన్ బీఆర్ఎస్ నాయకులు వెంగయ్య చౌదరీ, తనకు బీసీ బంధు దక్కడంతో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రటరీ దండుగుల స్వామి తదితరులు మేయర్ దంపతులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హైదరాబాద్ ప్రగతి లయన్స్ క్లబ్ ప్రతినిధుల పదవీ స్వీకారోత్సవం



నూతన అధ్యక్షుడు రామ్ తిలక్‌కు గేవెల్ అందిస్తున్న డా.ఎంఆర్ఎస్ రాజు

దుండిగల్, అక్టోబర్ 8 : హైదరాబాద్ ప్రగతి లయన్స్ క్లబ్ ప్రతినిధుల పదవీ ప్రమాణ స్వీకారం ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బండారీలే అవుట్ కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్టాలేషన్ అధికారి, హైదరాబాద్ ప్రగతి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు, మాజీ రీజియన్ చైర్మన్ లయన్, డా,ఎంఆర్ఎస్ రాజు నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులుగా డా.చెరుకూరి రాంతిలక్, కార్యదర్శిగా కే.జగ్గయ్య, కోశాధికారిగా డీ.గోపీరాజుతోపాటు కార్యవర్గ ప్రతినిధులుగా సత్యవోలు రాంబాబు, ఎల్లా సుబ్బారెడ్డి, మహేశ్ పగడాల, తోట రామకృష్ణ, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, శిల్పలత, మల్లీశ్వరి, అరుణశ్రీ, కృష్ణ, మురళీ, మల్యాద్రి, ప్రశాంత్‌రెడ్డి, మేఘనలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రామ్‌తిలక్ మాట్లాడుతూ.. ఇన్నాల్లు ప్రగతిపథంలో పయనిస్తున్న ప్రగతి లయన్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తరించి గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు చందు ముదిరాజు, యాదయ్య గౌడ్, మర్రి భిక్షపతి, వేంకటేశ్వరదాస్, నరసింహరాజు, ఈశ్వర్‌రెడ్డి, పీఎస్ఎన్.రాజు, శ్రీనివాస్, లింగయ్య, కిశోర్‌కుమార్, సంపత్, రమాకాంత్, పవన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం




ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 8 : ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి సమస్యలపై వినతి పత్రాలు, పలు వేడుకల ఆహ్వానపత్రికలు అందజేశారు. సమస్యలపై అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక వసతుల ఏర్పాటుకు నిధుల కొరతలేదని, కేటాయించిన పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన దేవస్థాన కమిటీ సభ్యులు

జీడిమెట్ల, అక్టోబర్ 8 : సుభాష్‌నగర్ డివిజన్ పరిధి డీపీ కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మదాయ శాఖ నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వీరేశంగౌడ్, డీపీ కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు శంకర్ శాస్త్రి, రంగ స్వామి, పృధ్వీరాజు, ఆశ, విజయ్‌కుమార్, లలిత్ గౌడ్, దాన్య సురేంద్రన్, ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, వెంకటేష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు

## భవనంపై నుంచి పడి సెంట్రింగ్ కార్మికుడి మృతి



దుండిగల్, అక్టోబర్ 8 : నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తు భవనం పైనుంచి పడి ఓ సెంట్రింగ్ కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని ఒంగోలు, కందుకూరుకు చెందిన మధు (40) తన కుటుంబసభ్యులతో కలిసి గత కొంతకాలం కిందట ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి, నగర శివారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో నివాసముంటున్నాడు. భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా సూరారం కాలనీ, మార్కెట్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తు భవనంలో పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం పనులకు వెళ్లిన మధు నాలుగో అంతస్తుకు సంబంధించిన స్లాబ్ పనులకు సెంట్రింగ్ వేస్తుండగా.. ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు. విషయం తెలిసిన కార్మిక సంఘాల నేతలు, తోటి కార్మికులు మృతుడి కుటుంబానికి పరిహారం చెల్లించాలని, అప్పటి వరకు మృతదేహాన్ని కదలనీయమని ఆందోళన చేశారు. సూరారం సీఐ వెంకటేశ్వర్లు కలుగజేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమనిగింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మృతుడు మధుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## మతిస్థిమితం లేని యువకుడు అదృశ్యం



జీడిమెట్ల, అక్టోబర్ 8: మతిస్థిమితం సరిగా లేని యువకుడు అదృశ్యమైన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన వెల్డింగ్ పనులు నిర్వహించే గుడ్ల కృష్ణమూర్తి ఈ నెల 7వ తేదీన గాజులరామారం చౌరస్తాలోని ఎల్‌బీనగర్ వెనుక గల్లీలో పని నిమిత్తం వెళ్లాడు. తనతో పాటు మాటలు మతిస్థిమితం సరిగా లేని పెద్దకుమారుడు రాకేశ్ (18)ను తీసుకువెళ్లాడు. వెల్డింగ్ పనుల్లో కృష్ణమూర్తి నిగమ్నమై ఉండగా.. అతని కుమారుడు ఎటో వెళ్లిపోయాడు. చుట్టు పక్కల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు. కాగా, తన కుమారుడికి మాటలు సైతం సరిగా రావని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఘనంగా కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



కేఎస్ఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దుండిగల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



కొలన్ శ్రీనివాస్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నిజాంపేట్ ఆర్‌జీకే వాసులు

దుండిగల్, అక్టోబర్ 8: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) పుట్టినరోజు వేడుకలు ఆదివారం నిజాంపేట్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేఎస్ఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలబొకేలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.

## అభివృద్ధి పనులు చేపడుతాం

మల్కాజిగిరి, అక్టోబర్ 8: కాలనీల్లో అభివృద్ధి పనులు చేపడుతామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం సంపత్ చిట్టారి కాలనీలో అధికారులతో కలిసి కార్పొరేటర్ పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్ గౌడ్, ప్రేమ్, రాపర్తి, వీఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.